సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 31 జూలై 2024 పేజీలు 9

నగరంలో చెత్త కనపడకుండా

# చర్యలు తీసుకోవాలి

**జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట**



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగరంలో ఎక్కడ కూడా చెత్త కనపడకుండా చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె అడిషనల్, జోనల్ కమిషనర్ లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... శానిటేషన్, స్వచ్ఛ ఆటో హాజరు శాతం మెరుగు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సహాయ వైద్యాధికారులతో పాటుగా సంబంధిత డివ్యూటీ కమిషనర్లు కూడా నిర్దేశించిన సమయంలో ఉదయం పాట తప్పని సరిగా విధులకు హాజరు కావాలని కమిషనర్ ఆదేశించారు. చెత్త, గ్రీన్ వెస్ట్, ( సి అండ్ డి) భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చూడాల్సిన బాధ్యత డి సి లు, సహాయ వైద్యాధికారులేనని కమిషనర్ అన్నారు. జోనల్ కమిషనర్లు కూడా ఈ విషయంలో ప్రత్యేక దృాఎష్టి సారించాలని కమిషనర్ కోరారు. సి ఆర్ ఎం పి రోడ్ల పైన పాట్ హోల్స్, రోడ్డు మరమ్మత్తులు, రోడ్డు పై మార్కింగ్ లైనింగ్, ఫుట్ పాత్ మీడియంలో నాటిన మొక్కలు నాటేందుకు సంబంధించినవి ఏజెన్సీ నిర్వాహకులు ద్వారా గ్యాప్ లు ఉన్న పక్షంలో పూర్తి చేయించాలని జోనల్ కమిషనర్ల ను.ఆదేశించారు.

వనస్థలిపురంలో

# దారుణం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. నమ్మి స్నేహితుడుతో కలిసి వచ్చిన యువతిపై స్నేహితుడితో పాటు మరో వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారు. మధ్యం మత్తులో యువతిపై అత్యాచారం చేయడంతో తీవ్రంగా గాయపడ్డ యువతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసుకున్న పోలీసులు ఘటన జరిగిన పోలీస్‌స్టేషన్ పరిధి ఓంకార్‌నగర్‌లోని బొమ్మరిల్లు రెస్టారెంట్‌లో వివరాలు సేకరించారు. సంఘటనకు సంబందించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.....హయత్‌నగర్ లెక్చరర్స్ కాలనీకి చెందిన గౌతమ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాలెం కాలనీకి చెందిన 24 సంవత్సరాల యువతి పాఠశాల స్థాయి నుంచి స్నేహితులు. అయితే యువతికి ఇటీవల సాఫ్ట్‌వేర్ కంపెనీలో మంచి

మిగతా 2లో

- మధ్యం మత్తులో యువతిపై అత్యాచారం
- బొమ్మరిల్లు రెస్టారెంట్‌లో ఘటన
- పోలీసుల అదుపులో నిందితుడు గౌతమ్‌రెడ్డి
- ఘటనపై పూర్తి విచారణ కొనసాగిస్తున్న పోలీసులు
- మరో నిందితుడి కోసం గాలింపు

# సీఎం రిలీఫ్ ఫండ్



గాంధీనగర్ డివిజన్ ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ముఠాగోపాల్ పంపిణీ చేసారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

వారం రోజుల్లో డబుల్ బెడ్‌రూమ్ సముదాయం

# ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాన్ని వారం రోజుల్లోగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ముషీరాబాద్ కవాడిగూడలోని ఏల్బీనగర్ బాకారం డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి,డబుల్‌బెడ్ రూమ్‌లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నిర్మాణ పనులు పూర్తి అయినందున,వారం రోజుల్లోగా ప్రారంభోత్సవానికి పూర్తి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. లబ్దిదారులకు గృహాలను అందించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ సాయిచరణ్ కాలనీ నాగయ్య కుంట డబుల్‌బెడ్ రూమ్ సముదాయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సికింద్రా బాద్ ఆర్డీవో దశరథ్ సింగ్,హౌసింగ్ డి.ఈ. గంగాధర్, తహసిల్దార్ రాణా ప్రతాప్ సింగ్,ఏ.ఈ. వేంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో దారుణం

**మొదటి పేజీ తరువాయి :** ఉద్యోగం వచ్చింది. దీంతో మిత్రుడు గౌతమ్‌రెడ్డి కోరిక మేరకు పార్టీ ఇవ్వడానికి ఒప్పుకుంది. దీంతో ఇద్దరు మిత్రులు సోమవారం సాయంత్రం ఇద్దరు కలిసి వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓంకార్‌నగర్‌లో ఉన్న బొమ్మరిల్లు గ్రాండ్ రెస్టారెంట్‌కు వచ్చారు. అదే భవనంలో ఉన్న శ్రీ రస్తు బార్‌లో ఇద్దరు మద్యం సేవించి హోటల్‌లో ఉన్న రూమ్‌కి వెళ్లారు. మద్యం మత్తులో ఉన్న యువతిని స్నేహితుడు గౌతమ్‌రెడ్డితో పాటు అతని మిత్రుడు ఇద్దరు కలిసి అత్యాచారం చేశారు. మత్తు నుంచి స్పృహలోకి వచ్చిన యువతికి తన గదిలో గౌతమ్‌రెడ్డితో పాటు మరో వ్యక్తి ఉండడంతో కేకలు వేసింది. అప్రమత్తమైన హోటల్ సిబ్బంది రూమ్‌కు రావడంతో ఇద్దరు పరారయ్యారు. బాధితురాలు రక్తం మడుగులో ఉండడంతో వారుఇచ్చిన ఐడి ప్రూఫ్ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం బాధితురాలిని చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల “మౌనదీక్ష” విజయవంతం






హైదరాబాద్, మేజర్‌న్యూస్: తమ పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జెఎసి చేపట్టిన ఉద్యమంలో భాగంగా మంగళవారం ఇందిరాపార్కులో చేపట్టిన మౌనదీక్ష విజయవంతమైందని, తమ సమస్యల పట్ల ప్రభుత్వం దృష్టి పెట్టే విధంగా చేసిన ప్రయత్నం ఫలించిందని జెఎసి చైర్మన్ కె. లక్ష్మయ్య తెలిపారు. ఉద్యమంలో భాగంగా ఈ నెల 15న జిల్లా కేంద్రాలలో కలెక్టర్లకు విజ్ఞాపన పత్రములందించిన పెన్షనర్లు మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో సుమారు 2000 మందికి పైగా సభ్యులతో అన్ని జిల్లాల సభ్య సంఘాల నాయకులతో చేపట్టిన “మౌనదీక్ష” ఆల్ ఇండియా పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రెటరీ జనరల్ డి. సుధాకర్, పూర్వ సెక్రెటరీ జనరల్ పూర్ణచంద్రరావు ప్రారంభించి ప్రసంగిస్తూ సమస్యల తీరు తెన్నులు వివరించారు. కొన్ని జిల్లాలలో ముఖ్యంగా నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం, కామారెడ్డి, సిద్దిపేట జిల్లాలలోని పెన్షనర్లు ఈకార్యక్రమానికి హాజరుకాకుండా పోలీసులు ఆపడం, అరెస్టులు చేయడం, కార్లు, బస్సులు నిలిపివేయడం అన్యాయమని, ఒక “మౌనదీక్ష”కు అనుమతినిచ్చి మరో వైపు జిల్లాలలో అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు లక్ష్మయ్యతోపాటు పలువురు వక్తలు ఖండించారు. ఈ “మౌనదీక్ష” ద్వారా పెన్షనర్లు ముఖ్యంగా బకాయిపడిన నాలుగు డిఎలు, అన్ని దవాఖానాలలో క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్లు, మెడికల్ బిల్లులు సత్వరమే చెల్లింపు, రూ.398తో సెస్పెషల్ టీచర్‌లుగా గతంలో పని చేసిన వారికి నోషనల్ ఇంక్రిమెంట్లు, త్వరగా పిఆర్‌సి ఆమోదం, కమ్యునిటేషన్ కాలాన్ని తగ్గింపు, వెల్‌నెస్ సెంటర్ల పెంపు, పెన్షనర్స్ ఏర్పాటు వంటి ముఖ్యమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చామని, ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలన్నీ పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వ ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లు నివేదించిన సమస్యలన్నీ ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయని, అతి త్వరలో అన్ని సమస్యల పరిష్కారం జరుగుతుందని హామీ ఇచ్చారు. తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరాం ప్రసంగిస్తూ ఇది పెన్షనర్ల ఫ్రెండ్లీ ప్రభుత్వమని కొన్ని అత్యవసర సమస్యల వలన పెన్షనర్ల ఇబ్బందులు పరిష్కరించడం ఆలస్యం అయిందని, ఓ పక్షం రోజుల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కారమయ్యే అవకావం ఉందని తెలిపారు. ప్రొఫెసర్ కోదండరామ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొద్దామనుకున్న ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న మౌనదీక్షలో పాల్గొందామని హైదరాబాద్ వస్తున్న పెన్షనర్లను పోలీసు స్టేషన్‌లలో నిర్భంధించడం, నగర శివార్లలోనే అడ్డగించడం అన్యాయమని, ఈ పద్ధతి మానుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రొ. పిఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ పెన్షనర్లు ప్రభుత్వం ముందుంచిన డిమాండ్లన్ని న్యాయబద్ధమైనవని, వీటిని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని ఉద్బోదించారు. ఈ మౌనదీక్ష కార్యక్రమానికి మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు జంగయ్య, డా. సదయ్య, సోమయ్య, అశోక్‌కుమార్, నాగిరెడ్డి, ఉద్యోగ వర్గాల పక్షాన డా. నిర్మల విచ్చేసి ప్రసంగించి మద్దతు ప్రకటించారు. ఈకార్యక్రమంలో జెఎసి నాయకులు శుభాకర్‌రావు, కృష్ణమూర్తి, రాజేంద్రబాబు, భరత్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, తులసి నారాయణ, నర్సింగ్‌రావు, సీతారాం, ఓంప్రకాశ్, రామారావు, సాయిరెడ్డి, నరసింహస్వామి, శివశరణప్ప తదితరులు పాల్గొన్నారు.

## జీఐఎస్ మ్యాపింగ్‌లో భాగంగా ప్రారంభమైన క్షేత్రస్థాయి సర్వే

### ప్రజలు సహకరించాలి: జిహెచ్ఎంసి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి పరిధిలో ఆస్తులు, యుటిలిటీల జీఐఎస్ మ్యాపింగ్ సర్వేలో భాగంగా నేటి నుంచి క్షేత్రస్థాయిలో సర్వే ప్రారంభమయ్యింది. అర్బన్ ప్లానింగ్ లో భాగంగా ఇంటిగ్రేటెడ్ జిఐఎస్ సర్వే ను మంగళవారం నుండి ప్రారంభం అయ్యింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని అన్ని ఆస్తులు, యుటిలిటీల వివరాలు కచ్చితంగా మ్యాపింగ్ చేయడం వల్ల భౌగోళికంగా గుర్తించడం. పన్నుల వసూలు కూడా సులభమవుతుంది. ఆస్తిపన్ను కు సంబంధించి సమస్యలను పరిష్కారంలోనూ ఇది ఉపకరిస్తు ందని, ఆన్లైన్ చెల్లింపులు మరింత సులభతరం అవుతాయని చెప్ప వచ్చు. హై రిజల్యూషన్ మ్యాపింగ్ వల్ల రోడ్లు, పార్కులతో పాటు ఇతర్రతా సదుపాయాల వివరాలు స్పష్టంగా తెలియనున్నాయి. క్షేత్రస్థాయి సర్వే నేటి నుండి( మంగళవారం ) పలు సర్కిల్ ప్రారంభమైందని, ఉప్పల్, హయత్ నగర్, హైదర్ నగర్, కూకట్ పల్లి, కేపీహెచ్బీ కాలనీ, మియాపూర్, చందానగర్ ఏరియాల్లో ఈ ఫీల్డ్ సర్వే నిర్వహిస్తున్నారు. నగరంలోని మిగతా అన్ని ప్రాంతాల్లో సర్వే ను కొనసాగిస్తారు. వనరుల నిర్వహణ కోసం జీహెచ్ఎంసీ చేపట్టిన ఈ సర్వేకు ఇంటి యజమానులు సహకరించాల్సిందిగా కోరారు. సర్వే సిబ్బంది కోరిన సమాచారాన్ని తెలియజేయాలని, జిహెచ్ఎంసి కోరింది. సర్వే వివరాలు అత్యంత గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే కోసం వచ్చే సిబ్బందికి భవన నిర్మాణ అనుమతి, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్, లేటెస్ట్ గా చెల్లించిన ఆస్తి పన్ను రసీదు, నల్లా బిల్లు, విద్యుత్ బిల్లు, యజమాని ఐడీ వివరాలు, ట్రేడ్ లైసెన్స్ నంబర్ (కమర్షియల్ భవనాల) వివరాలు అందించి సహకరించాలని జిహెచ్ఎంసి కోరింది. ఇంటింటికి వెళ్లి భవన నిర్మాణాల పక్రీయ సర్వేను మరొక సారి డ్రోన్ సర్వే ప్రకారం గా సరి చూసి నిర్ధారణ చేస్తారు.



## పవన్ కీరాకి జన్మదిన శుభాకాంక్షలు

### హైదరాబాద్ క్లబ్ క్రికెటర్ బెంజమిన్




సికింద్రాబాద్ మేజర్ న్యూస్; కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ సలహాలు సూచనలతో జాతీయస్థాయిలో ప్రత్యర్థి పార్టీల ప్రచారాలకు దీటుగా కాంగ్రెస్ పార్టీని కూడా అగ్ర పదంలో నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న సిడబ్ల్యుసి సభ్యులు, ఏఐసీసీ మీడియా మరియు ప్రచార విభాగం చైర్మన్ పవన్ ఖేర కు హైదరాబాద్ క్లబ్ క్రికెటర్ బెంజమిన్ దబ్బెట జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. భవిష్యత్తులో పవన్ ఖేర పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని బెంజమిన్ ఆకాంక్షించారు.

## నాంపల్లి మండల కార్యాలయంలో ఘనంగా బోనాల సంబరాలు

### బోనాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి....





సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః నాంపల్లి మండల కార్యాలయం అధికార,సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం నాంపల్లి మండల కార్యాలయం ప్రాంగణంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విచ్చేసి, అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి,బోనాల పండుగ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి,సంప్రదాయాలకు నిలయంగా భాసిల్లుతున్న బోనాల పండుగకు ఎంతో ఘన మైన సుధీర్ఘ చరిత్ర ఉందన్నారు. బోనాల పండుగను చిన్న,పెద్ద అధికార,సిబ్బంది అనే తేడా లేకుండా అందరు సమిష్టిగాకల్సి బోనాల పండుగను జరుపుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నాంపల్లి మండల తహసిల్దార్ ఎం.ప్రేమ్‌కుమార్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణలు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం అందరికి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఈ. వెంకటచారి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. మహిపాల్,యు.ఎల్.సి. అధికారి ఎం.సూర్యప్రకాష్, ట్రేసా రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్‌రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంకుమార్,సి.సి.ఎల్.ఏ.అసిస్టెంట్ సెక్రెటరి కె.రామకృష్ణ,టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు,వి.ఆర్.ఓ.ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోల్కొండ సతీష్, స్టేట్ సెక్రెటరి జనరల్ పల్లెపాటి నరేష్‌తోపాటు పలువురు డిప్యూటీ కలెక్టర్లు,జంట నగరంలోని అన్ని మండల కార్యాలయాల తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు, వి.ఆర్.ఓ.లు,నాల్గవ తరగతి ఉద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కాప్రా మేజర్ న్యూస్,. ఏఎస్ రావు నగర్ డివిజన్ కి చెందిన నవీన్, పూజిత నేత్ర విద్యాలయ జూనియర్ కళాశాలలో చదువుతున్నారు. వారిద్దరికీ కంటి చూపు లేని కారణంగా విద్యార్థులకు లయన్స్ క్లబ్ , లైన్స్ హాస్పిటల్ ట్రస్ట్ కుషాయిగూడ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల చెక్కును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం వారికి అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కుషాయిగూడ , లయన్స్ క్లబ్బు ట్రస్ట్ హాస్పిటల్ సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ, కార్పొరేటర్ ,లయన్స్ హాస్పిటల్ ట్రస్ట్ చైర్మన్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రవి శంకర్ రాజు, , ఎల్లయ్య , కార్యదర్శి పిల్లయి, టిఎస్పిఎస్ కాలనీ అధ్యక్షులు రాములు , ఓట్ల యాదగిరి, సుందర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెగాసిస్టమ్స్, బ్లాక్‌బక్ భాగస్వామ్యంతో..'డిజిటల్ ప్రాసెస్ ఆటోమేషన్'లో

# పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ప్రారంభం

### – బీటెక్, ఎంటెక్, మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్‌ల కోసం



హైదరాబాద్, 30 జూలై 2024: నెక్స్ట్ జనరేషన్ టెక్ నిపుణులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో పెగాసిస్టమ్స్, బ్లాక్‌బక్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంతో 'డిజిటల్ ప్రాసెస్ ఆటోమేషన్'లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించాయి. ఈ సందర్భంగా పెగాసిస్టమ్స్ ఇండియా ఇంజినీరింగ్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్,వైస్ ప్రెసిడెంట్ దీపక్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ డిజిటల్ ప్రాసెస్ ఆటోమేషన్ (డీపీఏ)లో అత్యాధునిక పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ను పరిచయం చేయడం లక్ష్యమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన బీటెక్, ఎంటెక్,మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్‌లను ప్రత్యేక నైపుణ్యాలతో సన్నద్ధం చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్), ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ టెక్నాలజీస్ (ఐఐడీటీ) తిరుపతిలో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్‌లో తగిన శిక్షణ, పరిశ్రమ గుర్తింపు పొందిన ధృవపత్రాలు, సమగ్ర కెరీర్ మద్దతు కలదన్నారు. పెగా సర్టిఫైడ్ నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను చూశామన్నారు. టెక్ ఔత్సాహికుల కోసం మా నిబద్ధతను పటిష్టం చేయడానికి మరో బలమైన అడుగు వేస్తున్నామన్నారు. ఇది నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, పరిశ్రమలో పెగా సర్టిఫైడ్ నిపుణుల అవసరాన్ని తీర్చడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. బ్లాక్‌బక్స్‌తో ఈ భాగస్వామ్యం టెక్నికల్, బిజినెస్ డొమైన్‌లలో ధృఢమైన శిక్షణ, నైపుణ్యాన్ని అందించడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. పెగాసిస్టమ్స్ నుంచి కెరీర్ సపోర్ట్ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బ్లాక్‌బక్స్ వ్యవస్థాపకులు, సీఈవో అనురాధ తోట మాట్లాడుతూ డిజిటల్ వర్క్‌ఫోర్స్‌లో నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి పెగాసిస్టమ్స్‌తో భాగస్వామి అయ్యామన్నారు. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ పరివర్తనను నడపడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో తదుపరి తరం నిపుణులను శక్తివంతం చేయడమే మా లక్ష్యమన్నారు.

**పెగాసిస్టమ్స్ గురించి ...** పెగా రియల్ టైమ్ ఆప్టిమైజేషన్‌తో వ్యాపార-పరివర్తన ఫలితాలను అన్‌లాక్ చేయడానికి ప్రపంచంలోని ప్రముఖ సంస్థలకు అధికారం ఇచ్చే శక్తివంతమైన ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తుంది. క్లయింట్లు వారి అత్యంత ముఖ్యమైన వ్యాపార సవాళ్లను పరిష్కరించడానికి మా ఎంటర్‌ప్రైజ్ ఏఐ, వర్క్‌ఫ్లో ఆటోమేషన్‌ను ఉపయోగిస్తారు. వ్యక్తిగతం నుంచి సేవలను ఆటోమేట్ చేయడం వరకు కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం వరకు ఉంటుంది. 1983 నుంచి మా స్కేలబుల్,ఫ్లెక్సిబుల్ ఆర్కిటెక్చర్‌ని నిర్మించాం. రేపటి కోసం నిరంతరంగా రూపాంతరం చెందుతూ నేటి కస్టమర్ డిమాండ్‌లను తీర్చడంలో ఎంటర్‌ప్రైజెస్‌కు సహాయపడతాం.

## జూనియర్ రీసెర్చ్ ఫెలోకు ఆహ్వానం



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బీఐఆర్ ఏసీ) సౌజన్యంతో, హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం,డెంగ్యూ ఫీవర్ కు సమర్ధవంతమైన చికిత్సను అందించే లక్ష్యంతో చేపడుతున్న పరిశోధనా ప్రాజెక్టులో జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. డెంగ్యూకి వ్యతిరేకంగా కొత్త చికిత్సా విధానాలకు మార్గం సుగమం చేసే వినూత్న పరిశోధనపై దృష్టి ,సారించేందుకు గాను మెడిసినల్ కెమిస్ట్రీ రంగం లో ఔత్సాహిక పరిశోధకులకు ఇదో మంచి అవకాశంగా ప్రధాన పరిశోధకుడు డాక్టర్ రాంబాబు గుండ్ల మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ప్రథమ శ్రేణిలో ఆర్గానిక్ లేదా మెడిసినల్ కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ (ఎమ్మెస్సీ) చేసినవారు దరఖాస్తు చేయొచ్చన్నారు .అయితే సీఎస్ ఐఆర్-యూజీసీ-నెట్, గేట్, డీబీటీ లేదా ఐసీఎంఆర్ వంటి జాతీయ పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. జేఆర్ఎఫ్ ఎంపికైన అభ్యర్థికి (నెట్/గేట్ అర్హులకు) నెలకు రూ.31 వేల తో పాటు ఇంటి అద్దె అలవెన్సు, అర్హత సాధించని వారికి నెలకు రూ.25 వేలతో పాటు ఇంటి అద్దె చెల్లిస్తామని,గరిష్ట వయో పరిమితి 35 ఏళ్లగా డాక్టర్ రాంబాబు స్పష్టీకరించారు. అర్హత గల అభ్యర్థులు వారి విద్యా ధ్రువీకరణ పత్రాలు, అనుభవ లేఖలు,కుల ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే)తో పాటు వారి బయోడేటాను డాక్టర్ రాంబాబు గుండ్ల, ప్రొఫెసర్, రసాయన శాస్త్ర విభాగం, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, హైదరాబాద్ కు ఓ వారం రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం 98 49 86 99 330 సంప్రదించాలని లేదా . కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి ఈ-మెయిల్ ద్వారా సమాచారం తెలియజేస్తామని, అయితే ఇంటర్వ్యూకు హాజరు కావడానికి ఎటువంటి ప్రయాణ భత్యం (టీఏ) లేదా రోజువారీ భత్యం (డీఏ) చెల్లించబోమని డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు.

## పర్యావరణ వేత్త గంగాధర్‌రెడ్డికి చికాగో యూనివర్సిటీ డాక్టరేట్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: మురుగు నీటి శుద్ధి సమస్యలో శాస్త్రీయ ప్రకృతి ఆధార పరిష్కార పద్ధతులను విస్తృతంగా ప్రచారం చేస్తూ, వాటిని వివిధ సంస్థలలో అమలు చేస్తూ పర్యావరణ పరిరక్షణ మీద కృషి చేస్తున్న దొంతిరెడ్డి గంగాధర్రెడ్డిని చికాగో ఓపెన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్తో సత్కరించింది. ఢిల్లీలో జరిగిన యూనివర్సిటీ కాన్వకేషన్ కార్యక్రమంలో ఆయన ఈ డాక్టరేట్ను అందుకున్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను అమెరికాలో గ్రీన్ కార్డు కలిగి ఉన్నప్పటికీ కూడా మన దేశానికి ఏదైనా చేయాలనే తలంపుతో ఇండియాకు వచ్చానని, మన అవసరాలు, విలాసాల కోసం ప్రకృతిని పాడుచేస్తు విధానాన్ని గమనించానని అన్నారు. చెరువులు, కుంటలు, వాగులు కలుషిత నీటితో ఉండటాన్ని గమనించిన వాటిని ప్రకృతి ఆధారిత పద్ధతుల్లో శుద్ధి చేసే విధానాలను తాను




అవలంభించానని చాలా ప్రాంతాల్లో విజయవంతం అయ్యానని అన్నారు. తన కృషిని గుర్తించి చికాగో యూనివర్సిటీ అమెరికా వారు గౌరవ డాక్టరేట్ అందించడం గర్వంగా ఉందని అన్నారు. ఈ డాక్టరేట్ తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ప్రత్యేకించి విద్యా సంస్థలు చొరవ తీసుకుని సరియైన పద్ధతులను అమలు చేస్తే విద్యార్థులలో పర్యావరణ చైతన్యం, పరిజ్ఞానం పెరిగి సరైన దక్పథం తో భవిష్య పర్యావరణ పరిరక్షణ చేయగలుగుతారనీ అభిప్రాయపడ్డారు.

## శ్రీ రాఘవేంద్ర మఠంలో నూతన కళ్యాణ మండపం ప్రారంభం

### పాల్గొన్న పీఠాధిపతి సుబుదెంద్ర తీర్ధ ప్రసాదుల స్వామి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సచివాలయనగర్ కాలనీలోని శ్రీ రాఘవేంద్ర మఠంలో నూతన కళ్యాణం మండపం ప్రారంభమయింది. కార్యక్రమానికి మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్ధ శ్రీ ప్రసాదుల స్వామి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై కళ్యాణ మండపాన్ని ప్రారంభించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ గురువు లక్ష్మీ నారాయణ, గో రక్షక్ యాదగిరిరావు, వైదేహినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, నాయకులు లీలానాద్, వేముల జైపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సంగమేశ్వర్, పవన్‌రెడ్డి, దుర్గాప్రసాద్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థలను ఆదానికి కట్టబెట్టే కుట్రలు : లోక్ దళ్ పివి రాజేశ్వర్ రావు



సైఫా బాద్ /మేజర్ న్యూస్ : విద్యుత్ సంస్థలను కార్పొరేట్ దిగ్గజం మోదీ అనుంగుమిత్రు డికి కట్ట బెట్ట డం లో భాగంగానే ప్రజలకు మేలు చేసే సమస్య లను గాలికి వొదిలేసి, తెలంగాణ అసెంబ్లీ సమా వేశాల్లో వ్యక్తి గత విమర్శలు చేస్తున్న ముఖ్యమంత్రి ఇకనైనా వైఖరి మార్చుకోవాలని భరత జాతీయ లోక్ దళ్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, వుల్లూరు వెంకటరాజేశ్వర్ రావు హితవుపలికారు. సోమవారం పార్టీ కార్యాలయం లో మాట్లాడుతూ సంఖ్యా బలం ఉందని ప్రతిపక్ష సీనియర్ నేతలు, నాయకుల పై వ్యక్తి గత దూషణలు చేస్తూ సభలో అసలైన ప్రజా సమస్య లను గాలికి వొదిలేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్ పరం చేయడానికి రేవంత్ ప్రభుత్వం ప్రయత్నం బేడిసి కొడుతోంది. ప్రజలు చూస్తూ ఊరుకోరాని తిరుగు బాటు చేస్తారని వుల్లూరు హెచ్చరించారు.



బోనాల పండుగను పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గం లోని ఖైరతాబాద్ డివిజన్ లో గల శ్రీ శ్రీ శ్రీ మహంకాళి దేవాలయం లో అమ్మవారికి బోనం సమర్పించి, అమ్మవారికి పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు, బస్తీ వాసులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
**మేజర్ న్యూస్/జూబ్లీహిల్స్**

## సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్ మిజోరాం, న్యూఢిల్లీలో 2 కొత్త ప్రత్యేకమైన బ్రాండ్ స్టోర్ల ఏర్పాటు

CELLECOR

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్ భారతదేశంలోని కన్స్యూమర్ డ్యూరబుల్స్ సెక్టార్లో ట్రైల్బ్లేజర్, మిజోరాం మరి యు న్యూఢిల్లీలో రెండు కొత్త ఎక్స్క్లూజివ్ బ్రాండ్ స్టోర్లను ప్రారంభిస్తున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఈ ఓపెనింగ్లు విభిన్న మార్కెట్లను స్వీకరించడం, కీలకమైన ప్రాంతాలకు తన పరిధిని విస్తరించడం మరియు వివిధ మార్కెట్లలో ప్రాప్యత, నాణ్యత మరియు ఆవిష్కరణల పట్ల దాని నిబద్ధతను ప్రతిబింబించేలా సెల్లెకార్ యొక్క నిబద్ధతలో గణనీయమైన పురోగతిని సాధిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.మిజోరాం ఎక్స్క్లూజివ్ బ్రాండ్ స్టోర్ సెల్లెకోర్ యొక్క పాదముద్రను భారతదేశం యొక్క ఈశాన్య సరిహద్దు వరకు విస్తరించింది, అత్యాధునిక వినియోగదారు ఎలక్ట్రానిక్లను అందించడానికి భౌగోళిక అంతరాలను తగ్గించింది. ఈ విస్తరణ దాని ఫ్రాంచైజ్ ఆధారిత మోడల్ ద్వారా స్థానిక వ్యవస్థాపకతను పెంపొందిస్తూ, దేశవ్యాప్తంగా వినియోగదారుల యొక్క విభిన్న అవసరాలను తీర్చడంలో కంపెనీ అంకితభావాన్ని తెలుపుతుందని అన్నారు.సెల్లెకోర్ గాడ్జెట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రవి అగర్వాల్, విస్తరణపై మాట్లాడుతూ మిజోరాం మరియు న్యూ ఢిల్లీకి సెల్లెకోర్ ఎక్స్క్లూజివ్ బ్రాండ్ స్టోర్లను తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము, సరిహద్దు ప్రాంతాలు మరియు పట్టణ కేంద్రాలలో తమ ఉనికిని మెరుగుపరుస్తుందనీ అన్నారు.

# ఆటకెక్కిన అభయ హస్తం హామీలు.

## రేవంత రెడ్డి అభయ హస్తం కాస్త శూన్య హస్తమైంది : ఆల్వాల్ బీజేపీ



ఆల్వాల్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల నేపథ్యం లో తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో హామీలను అభయ హస్తం పేరుతొ ఇచ్చి100 రోజుల్లో ఆరు గ్యారాంటిలను అమలు చేస్తామని ప్రకటించి అధికారం లోకి వచ్చి 7 నెలలు దాటినా హామీలు మాత్రం అమలుకాలేదని హామీల అమలు ఏమైందంటూ బీజేపీ అధిష్టానం ఆదేశాల మేరకు మంగళ వారం ఆల్వాల్ బీజేపీ శ్రేణులు చలో కలెక్టరేట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వివిధ హామీలు ఏమయ్యాయ్ అంటూ ప్ల కార్డులతో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లుదండు కొని అధికారం లోకి వచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి 100 రోజుల్లో ఆరు గ్యారాంటిలను అమలు చేస్తామని, అభయ హస్తాన్ని చూపారను నేడు హామీలు అమలు కాక ఆయన అభయ హస్తం కాస్త శూన్య హస్తమైందన్నారు.



స్థానిక సంస్థ ల ఎన్నికల్లో బి. సి. లకు 42% రిజర్వేషన అమలు చేస్తామని, మహాత్మా జ్యోతిరావు పూలె పేరుతొ బి. సి. సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి నిధులు కటాయిస్తామని, బి. సి. ల సంక్షేమనికి 20వేల కోట్లు కేటాయిస్తామని, చేతి వృాఎతతుల వారికి సాయం,బి. సి. యువత, చిరు వ్యాపారులు, విద్యార్థుల కోసం 10వేల కోట్ల నిధులు ఇస్తామని ఇలా ఎన్నో హామీలను ఇచ్చిన ముఖ్యమంత్రి మాటలు నీటిమిడి రాతలేనని తేలిపోయిందని ఏద్దేవ చేశారు. విద్యార్థులకు ఫీ రియాంబర్స్ క్రింద 7 వేల కోట్ల బకాయిలు, కొత్తగా ఫీ రియాంబర్స్మెంట్ వట్టి మాటేనాని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో మొన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విటన్నిటికీ నిధులు కేటాయంచకపోవడం, చుస్తే ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారని అన్నారు. ఖాయిలా పడ్డ ఎన్నో పరిశ్రమల ను తిరిగి తెరిపిస్తే వెల కుటుంబాలకు బ్రతుకు తెరువు ఉంటుందని, కానీ ఆ ఊసే ఎత్త లేదని ఆశ్చ ర్యం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని బీజేపీ డిమాండు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకతలు పాల్గొన్నారు.

# అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- హరినాథ్ రావు
- అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద ధర్నా



కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో జి.ఎచ్.ఎం.సి, కార్పోరే షన్, మున్సిపాల్టీలో కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనిసవేతనం 26000 రూపాయలు ఇవ్వాలని, రాంకీకి ఇచ్చిన కాంట్రాక్ట్ ఒప్పందాన్ని రద్దుచేయాలని కోరుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మున్సిపల్ సంగం రాష్ట్ర నాయకులు హరినాథ్ రావు అధ్యక్షులు డి.రాములు, ఏఐటీయూసీ జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఆద్వర్యంలో కదిలి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య విభాగములో పనిచేస్తున్న కార్మికులకు సి. ఎల్, ఇ ఎల్ పండుగ, వారంతవు వేతనంతో కూడిన సెలవులు అమలు చేయాలని, మరణించిన కార్మికునికి దహన సంస్కారాల ఖర్చుల రూపాయల సెక్స్ గ్రేషియా30000 ఇవ్వాలని, మున్సిపాల్టీలలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు ప్రతి నెల ఒకటవ తేదిన ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని, రాంకీ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, ఇపిఎఫ్ అమలు చేయాలి అని తదితర డిమాండ్లతో ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు కమల, వుష్పలత, శ్రీదేవి, బాలమణి, బేగం, స్వప్న, వుడుగు లక్ష్మి, ఉమారాణి, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఫలహారం బండి ఊరేగింపులో కార్పొరేటర్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. బోనాల ఉత్సవాల్లో భాగంగా డివిజన్ పరిధిలోని హనుమాన్‌స్టోన్ కట్టర్ బస్తీలో మంగళవారం నిర్వహించిన పలారం బండి ఊరేగింపులో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి రథం యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీ అధ్యక్ష్యులు వేముల యాదయ్య సీఎన్.రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ సభ్యులు చెన్నయ్య, వేముల వెంకటేష్ , నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## అధికారులతో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సమీక్ష సమావేశం






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : జోన్ పరిధిలోని వీధి దీపాల నిర్వహణపై జడ్సీ ఉపేందర్రెడ్డి తన కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి దీపాల నిర్వహణపై పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టాలని, పని చేయని వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన రహదారులతో పాటు కాలనీ రహదారులపైనా ఎక్కడ వీధి దీపాలు పని చేయకపోయిన మార్చాలన్నారు. ఇప్పటికే జోన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నెలకొన్న వీధి దీపాలపై ఫిర్యాదులు అందుతున్నాయని, ఆగస్టు 3 లోగా అన్నింటినీ పరిష్కరించాలని జడ్సీ ఆదేశించారు. ప్రతి నిత్యం వచ్చే ఫిర్యాదులను ప్రాంతాల వారిగా విభజించి స్థానిక సిబ్బందికి అప్పగించి చర్యలు చేపట్టాలన్నారు. కార్యాలయంలో ట్విటర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని జడ్సీ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో ఎలక్టికల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# డివిజన్ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి –కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృాఎషి చేస్తానని కార్పొరేటర్ భాను సుజాత నాయక్ అన్నారు. నార్త్ ఎక్స్టెన్షన్ కాలనీ నూతన కార్యవర్గ సంక్షేమ సంఘ సభ్యులు మంగళవారం కార్పొరేటర్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించటంతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృాఎష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్ వైస్ ప్రెసిడెంట్ పర్వత్ కుమార్ యాదవ్ కోశాధికారి కొండల్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి భరత్ రెడ్డి తులసి రామ్ నాయక్ కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




కాప్రా, మేజర్ న్యూస్. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పాలకులు కృాఎషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ ఉప్పల్ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో కె. ధర్మేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని, క్రిత బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కేవలం కార్యకర్తలకే ఇవ్వడంతో బీఆర్ఎస్ ను ప్రజలు ఓడించారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, సీపీఐ ఉప్పల్ మండల కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా, బషీర్, రాజేందర్, టి.సత్య ప్రసాద్, సతీష్ కుమార్, కృాఎపాకర్, జాన్, స్వామిదాస్, నర్సింగరావు, భిక్షపతి, మిరియాల సాయిలు, రజిని, గిరి బాబు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# హఫీజ్ పేట్‌లో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

## పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కాంగ్రెస్ నాయకులు





హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని గంగారాంలో బోనాల ఉత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, మోహన్ ముదిరాజు,బాలింగ్ గౌతమ్ గౌడ్ , ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,రాజు, నరేందర్ బల్లా, గోపి, తులసి దాసు,శ్రీనివాస్ యాదవ్, శ్రవణ్, వీరేందర్, మధుకర్, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సూచించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ రింగ్ రోడ్డు పక్కన కాజిపల్లికి వెళ్ళే దారిలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డులో నీరు నిలుస్తున్న ప్రదేశాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, కాజిపల్లి మాజీ సర్పంచ్ ఆకుల నవీన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు ఫోన్ చేసి తక్షణమే సమస్యను శాశ్వతంగా పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, బిఆర్ఎస్ యూత్ మండల వైస్ ప్రెసిడెంట్ సామూ మహేందర్, కంజర్ల శ్రీనివాస్, కంజర్ల రాజు, మురళి, బిక్షపతి, గండి గణేష్ యాదవ్, సూరారం నర్సింగ్, కొల్లూరు ప్రసాద్, సూరారం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన టీచర్లు నిర్వహించనున్న సభ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి-ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆగస్టు,2వ తేదిన ఏల్.బి. స్టేడియంలో రాష్ట్ర వ్యాప్తంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను ఎంతో పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం సంబంధిత అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ఏల్బీ స్టేడియంలో ఆగస్టు,2వ తేదిన పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి సమావే శం కానున్నందున సభ ఏర్పాట్లను మంగళవారం ఆయన హైదరాబాద్ జిల్లా కలెక్టర్,ఉన్నత స్థాయి అధికారులతోకల్సి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30వేల మంది పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ఆగస్టు,2న సాయంత్రం 5.00 గంటలకు ఏల్.బి. స్టేడియంలో సభ నిర్వహించనున్నందున, ఏర్పాట్లను పకడ్బందిగా చేట్టాలన్నారు. ట్రాఫిక్‌కు ఏలాంటి అంతరాయం కలుగకుండా వివిధ జిల్లాలనుంచి వచ్చే బస్సులను,ఏ జిల్లా బస్సులను ఏక్కడ పార్కింగ్ చేయాలో తెలుపాలన్నారు. బస్సులను నిజాం కళాశాల,ఎన్టీఆర్ స్టేడియం తదితర ప్రాంతాల్లో పార్కింగ్ చేయాలని జిల్లా కలెక్టర్,ట్రాఫిక్ అదనపు కమీషన్‌కు,సభ ప్రాంగణమున క్లీనింగ్,సానిటేషన్ పనులను చేపట్టాలని బల్దియా అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి,అడిషనల్ సి.పి. విక్రమ్ సింగ్ మాన్,రాష్ట్ర ఏస్సీ డెవలప్‌మెంట్ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్,ట్రైబల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి ఏ.శరత్,ఆర్ అండ్ బి. ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ సెక్రెటరి ఎస్. హరీష్,ఆయేషా మసరత్ ఖానం,స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఎం.డి. సోనీ బాలాదేవి,ట్రాఫిక్ అదనపు సి.పి. పి.విశ్వ ప్రసాద్,వెంకట నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షులుగా నాగ మల్లీశ్వరి నియామకం



హైదరాబాద్:మెజర్ న్యూస్ : మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షులు గా డా. మంచా నాగ మల్లేశ్వరి ని నియమించినట్టు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్లోని కేంద్ర కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ హలో మాల ఛలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా సంబంధించిన కరపత్రం విడుదల చేసారు. ఆగస్టు 8,9,10 తేదీలలో ఢిల్లీలో జరగబోయే ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకం గా జరుగనున్న మాల, ఉపకులాల మహా ధర్నా,నిరసన కార్యక్రమాలలో మాలలు అత్యధికంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చెన్నయ్య పిలువునిచ్చారు. ఎస్సీలంతా ఐక్యంగా ఉండాలని ఎస్సీలను విభజించే కార్యక్రమాలు రాజకీయ పార్టీలు మానుకోవాలని ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో పెట్టకుండా అడ్డుకుంటామని, రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ, జరగబోయే ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల ప్రజాసంఘాలు జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు,గోపోజు రమేష్,మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మతోటి పౌల్,పల్నాడు జిల్లా అధ్యక్షులు కారంపూడి మైనర్ బాబు,పల్నాడు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రంతు లక్ష్మణ్,వినుకొండ నియోజకవర్గం గౌరవ అధ్యక్షుడు బడుగు సాల్మన్,సీనియర్ నాయకులు కందుకూరి జార్జ్,గొట్టిపాటి యోగి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞ ఇనిస్టిట్యూట్ క్రికెట్ టోర్నమెంట్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విజ్ఞ ఇనిస్ట్యూట్ ఒకటవ, రెండవ సంవత్సర విద్యార్థుల కోసం క్రికెట్ టోర్నమెంట్ ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటకృష్ణ రావు, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ యామిని మాట్లాడుతూ వివేకానంద నగర్, కూకట్పల్లి సమీపంలోని విజ్ఞ అకాడమీ స్థాపించిన ఒక సంవత్సరంలోనే, ఐఐటి శిక్షణలో అద్భుత ప్రదర్శనతో ముందుకు సాగుతోందని తెలిపారు. జూలై 29 మొదటి సంవత్సరం విద్యార్థులకు విజ్ఞ వారియర్స్, రెండవ సంవత్సరం విద్యార్థులకు (విజ్ఞ టైటాన్స్, విజ్ఞ రైడర్స్) క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందన్నారు. టీమ్ లు ఉత్కంఠ భరితమైన మ్యాచులలో పోటీపడ్డాయని, విద్యార్థులు తమ క్రీడా స్ఫూర్తి ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారని అన్నారు. విజ్ఞ ఇనిస్ట్యూట్ విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధికి సహకరిస్తూ, అకాడమికల్ క్రీడలు ఇతర రంగాల్లో వారికి మద్దతు అందిస్తోందని తెలిపారు. ఈ టోర్నమెంట్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని, విజ్ఞ టైటాన్స్ టోఫ్రీ ని గెలుచుకున్నారని తెలిపారు.

# ఘనంగా జియాగూడ శ్రీమహంకాళి అమ్మవారి ఫలహార బండి-తొట్టెల ఊరేగింపు





అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జియాగూడ మహంకాళి అమ్మవారి ఫలహార బండి,తొట్టెల ఊరేగింపు ఆలయ కమిటీ అధ్యక్షులు గౌడుగు ఆంజనేయులు పర్యవేక్షణలో,కోయల్‌కార్ బబ్లూ ఆధ్వర్యంలో పెద్ద ఏత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వారు అమ్మవారి ఘటాలకు, ఫలహార బండికి,తొట్టెలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం, ఈ ఊరేగింపు ఆలయం సమీపంనుంచి ప్రారంభంఅయి, అక్కడినుంచి మల్లన్న గుడి చౌరస్తా,అక్క గుడి,దుర్గానగర్ నాలా చౌరస్తా,ఇందిరానగర్ చౌరస్తా,సోనా హోటల్,వాటర్ ట్యాంక్‌నుంచి బల్దియా కాలనీలోని చారిత్రాత్మకమైన శ్రీనల్ల పోచమ్మ దేవాలయానికి సోమవారం అర్థరాత్రి ఒంటి గంటకు ఊరేగింపు చేరుకుంది. ఈ ఊరేగింపులో పోతరాజుల నృత్యాలు,యువకల కేరింతలు,డప్పు వాయిద్యాలు,అర్టిఫిషియల్ అంబారి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు శ్రీనివాసులు,డి.వి.ఎస్.రాజు,వంశీలు ఊరేగింపు నిర్వాహకులను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పోతరాజు మల్‌తుమ్‌కార్ నాగేష్‌నుకూడ ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఏత్తున యువకులు,మహిళలు పాల్గొన్నారు.

# ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న గుర్రం పవర్ గౌడ్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ; బోనాల పండుగ సందర్భంగా బన్సలాల్ పెట్ హమాలి బస్తీలో సంపత్ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.

# గ్రాన్యూల్స్ ఆదాయంలో వృద్ధి



హైదరాబాద్, జూలై 2024: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ 30, 2024 ముగిసిన తొలి త్రైమాసికానికి పటిష్ట ఫలితాలు సాధించామని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృాఎష్ణ ప్రసాద్ చిగురుపాటి తెలిపారు. త్రైమాసిక మొదటి ఆర్థిక సంవత్సరం 25 నాటికి ఆపరేషన్ నుంచి రెవెన్యూ మొత్తం 20 శాతం వృాఎద్ధి రేటుతో 11,799మిలియన్లుగా ఉందన్నారు. నార్త్ అమెరికా నుంచి రెవిన్యూ వాటా 74 శాతం పెరిగిందన్నారు. 20 24 ఆర్థిక సంవత్సరంలో త్రైమాసిక వాటా 61 శాతం ఉండగా 2025 ఆర్థిక సంవత్సరంలో త్రైమాసిక వాటా 74 శాతం ఉందన్నారు. పేరా ఏపీఐ,పిఎఫ్ఐ అమ్మకాల ధరల స్థిరీకరణలో క్షీణత ఉందని పేర్కొన్నారు. పారా ఏపీఐ, పీఎఫ్ఐ అమ్మకాల పరిమాణం, ధర క్షీణతలో క్షీణత ఉందన్నారు. యాక్టివ్ ఫార్మాస్యూటికల్స్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐ), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియట్స్ (పీఎఫ్ఐ), ఫినిష్డ్ డోసేజ్‌లు క్యూ1ఎఫ్వై25కి వరుసగా 14 శాతం, 10 శాతం, 76 శాతం కార్యకలాపాల ద్వారా రాబడిని అందిస్తాయన్నారు. 9.3 శాతం సంవత్సరంతో పోలిస్తే ఆర్ఓసీఈ 19.6 శాతం వద్ద ఉందన్నారు. నికర అప్పు రూ.7,941 మిలియన్లు ఉండగా ఈబీఐటీడీఏ 0.77 శాతం ఉందని పేర్కొన్నారు.గత సంవత్సరం మా కార్యకలాపాలలో అవరోధాలు వచ్చాయన్నారు. కానీ ఈ త్రైమాసికంలో మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. మా ప్రణాళిక పథంలోకి తిరిగి వచ్చామన్నారు. నిరంతర వృాఎద్ధి, పటిష్టమైన ఉత్తర అమెరికా వ్యాపారం, ఉత్పత్తి విధానం ఏపీఐ పీఎఫ్ఐ క్షీణతను అవరోధించాయని తెలిపారు. నూతన ఉత్పత్తి విధానంలో భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ గురించి (బీఎస్ఈ: 532482, ఎన్ఎస్ఈ: గ్రాన్యూల్స్) గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ 1991లో స్థాపించబడింది. ఇది హైదరాబాదులో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉంది. వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న భారతీయ ఔషధ సంస్థ. ఇది అత్యుత్తమ సౌకర్యాలు, కార్యాచరణ నైపుణ్యం, నాణ్యత, కస్టమర్ సేవకు నిబద్ధతతో ఉంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐలు), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియేట్స్ (పీఎఫ్ఐలు), ఫినిష్డ్ డోసేజ్‌ల (ఎఫ్డీ) నుంచి మొత్తం వేల్యూ చైన్ తయారీలో ఉన్న ప్రపంచంలోని కొన్ని ఔషధ కంపెనీలలో ఉంది. మా ఉత్పత్తులు భారతదేశం,యూఎస్, యూకే అంతటా కార్యాలయాలతో 80 పైగా దేశాలకు విస్తరించి ఉంది. నియంత్రిత, పాక్షిక-నియంత్రిత మార్కెట్‌ల లోని 300పైగా కస్టమర్లకు పంపిణీ చేయబడుతున్నాయి. కంపెనీ పది తయారీ కేంద్రాలను కలిగి ఉంది. వీటిలో ఎనిమిది భారతదేశంలో, రెండు యూఎస్ఏలో ఉన్నాయి.యూఎస్ ఎఫ్డీఏ, ఈడీక్యూఎం, ఈయూ జీఎంపీ, సీఓఎఫ్ఈపీ ఆర్ఐఎస్, డబ్ల్యుహెచ్ఓ జీఎంపీ, టీజీఏ, కే ఎఫ్డీఏ, డీఈఏ, ఎంసీసీ, హలాల్ నియంత్రణ ఆమోదాలు ఉన్నాయి.

# కనీస వేతనాలు కరువైన ఎన్‌హెచ్ఎం కాంట్రాక్టు ఉద్యోగులు

**ఉద్యోగులకు క్యాడర్ ఫిక్సేషన్ చేసి బేసిక్ వేతనం అమలు చేయాలి**

**★ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ డిమాండ్**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :గత అనేక సంవత్సరాలుగా నేషనల్ హెల్త్ మిషన్స్ స్కీములో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో దాదావు 17వేల పైబడి ఉద్యోగులు సుమారు 78 రకాల క్యాడర్లుగా నిత్యం విధులు నిర్వహించటం ద్వారా కిందిస్థాయి ప్రజానీకానికి వైద్య సేవలు అందుతున్నప్పటికీ ,వీరికి కనీస వేతనాలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వలన వీరి కుటుంబాలు వీధిన పడే స్థితిలో ఉన్నారని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం కోఠిలోని ఎన్ హెచ్ ఎం కమిషనర్ కార్యాలయం ముందర ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోజురోజుకు మారుతున్న వైద్య రంగంలో అనేక రకాల కొత్త రోగాలు రావటంతో కొత్త రకమైనటువంటి క్యాడర్ల ఉద్యోగుల్ని ప్రభుత్వం నియమించుకుంటున్నదని తెలిపారు. వీరిని నియమించుకునే సమయంలో సమానమైనటువంటి రెగ్యులర్ ఉద్యోగి బేసిక్ వేతనం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా వారికి ఆ జీతం అందకుండా అతి తక్కువ జీతాలతో విధులు నిర్వహి




ంచడం దురదృాఎష్టకరమని వారు తెలియజేశారు. అనేక సందర్భాలలో ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కు విజ్ఞప్తులు , నిరసనలు నిర్వహిస్తున్నప్పటికీ వారి నుండి చలనం లేకుండా పోయిందని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు వీరి న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం నిర్వహిస్తూనే ఉంటామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమా రాజేష్ కన్నా మాట్లాడుతూ ... ఉద్యోగులకు రావలసిన ఏడు నెలల పిఆర్సి బకాయిలను సైతం నేటికీ కూడా విడుదల చేయకపోవడం అన్యాయమని వారు పేర్కొన్నారు. గతంలో అనేక సందర్భాల్లో ఎన్హెచ్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని రాబోవు పిఆర్సి లోనన్న అన్ని కేడర్ల ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చట్టం ప్రకారం జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం కాంట్రాక్టర్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలసుబ్రమణ్యం, ఉప ప్రధాన కార్యదర్శి బావు యాదవ్, నర్సింగ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నిశాంతిని, ఇన్ సిడి కౌన్సిలర్స్ యూనియన్ నాయకురాలు జ్యోతి, గోపి తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు

# త్రైమాసిక ఫలితాలలో అత్యధిక లాభాలను ఆర్జించిన అడ్వైక్ క్యాపిటల్ లిమిటెడ్

Advik
Think Innovative

సోమాజిగూడ/మేజర్ న్యూస్: నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్బిఎఫ్సి) తీసుకునే అభివృాఎద్ధి చెందుతున్న నాన్-డిపాజిట్లలో ఒకటైన అడ్వైక్ క్యాపిటల్ లిమిటెడ్, జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో అత్యదిక లాభాల ను అర్జించినట్లు సంస్థ ఒక ప్రకటన లో పేర్కొంది. 30 జూన్ 2024తో ముగిసిన త్రైమాసికంలో, కంపెనీ కార్యకలాపాల ద్వారా రూ. 22779 లక్షలు, సంవత్సరానికి 49% వృాఎద్ధిని నమోదు చేసింది. ఇంతకుముందు, కంపెనీ తన దీర్ఘకాలిక వ్యాపార వ్యూహంలో భాగంగా మరియు విభిన్న వర్టికల్స్లో తన వ్యాపార ఆసక్తిని విస్తరించేందుకు, క్రమపద్ధతిలో ముఖ్యమైన ఎన్.బి.ఎఫ్.సి గా మారడానికి దగ్గరగా ఉందని ప్రకటించింది. ఈ గౌరవనీయమైన స్థితిని సాధించడానికి, అడ్వైక్ క్యాపిటల్ మేనేజ్మెంట్ ఇప్పటికే దాని పోర్ట్ఫోలియోను విస్తృాఎతంగా ఆధారం చేయడం మరియు భవిష్యత్ కొత్త అంచు వ్యాపారాలలోకి విస్తరించడం, కంపెనీ యొక్క ప్రస్తుత వ్యాపార మార్గాలను సమగ్ర మూల్యాంకన పారామితులతో అభినందించడం మరియు అనుబంధించడం వంటి లక్ష్యంతో దాని వ్యాపార విస్తరణ వ్యూహాన్ని అమలు చేయడం ప్రారంభించింది. మరియు దాని వ్యాపార కార్యకలాపాలను పెంచడానికి అవసరమైన మరిన్ని వనరులను సమీకరించడం, రిస్క్, కార్యకలాపాలు, పాలన మరియు సాంకేతికతపై డొమైన్ నిపుణులుగా పరిశ్రమ అనుభవజ్ఞులను నియమించుకోవడం.2025 నాటికి సిస్టమాటిక్ ఇంపార్టెంట్ ఎన్బిఎఫ్సిగా గుర్తింపు పొందాలనే అద్వైక్ క్యాపిటల్ యొక్క వ్యూహాత్మక వ్యాపార నిర్ణయం దాని వినియోగదారులకు మరింత నిర్మాణాత్మక ఉత్పత్తులను అందించడం ద్వారా ఆర్థిక మార్కెట్లో దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందనీ అన్నారు.

## 16 ఏళ్ళుగా రెవెన్యూ అధికారుల వేధింపులు

**ముఖ్యమంత్రి న్యాయం చేయాలి.**



సైఫా బాద్ / మేజర్ న్యూస్ : గత కాంగ్రెస్ ప్రభుత్వం తనకు కేటాయించి న భూమికి పట్టా, పాసు వుస్తకం ఇవ్వకుండా, లంచం డిమాండ్ చేస్తూ 16సంవత్సరాలనుండి మానసికంగా వేదిస్తున్న స్థానిక అధికారుల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మహమ్మద్ రఫీ యొద్దీన్ విజ్ఞప్తి చేసారు. సోమవారం రెడ్ హిల్స్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ. అధ్యక్షులు, మహమ్మద్ చాంద్ పాషా తో కలిసి రఫీ యొద్దీన్ మాట్లాడుతూ సంగా రెడ్డి జిల్లా,సా దాశివ పేట మండల శివారు లోని సర్వే నెంబర్ 264 లో 20గుంటల భూమి ని గత కాంగ్రెస్.వై ఎస్ ఆర్, ప్రభుత్వం తన పేరు పై కటాయించిందని ఇదే విషయంలో మండల కార్యాలయం, ఆర్ డివో, కలెక్టర్ కార్యా లయాల చుట్టూ తిరుగుతు అధికారుల కాళ్ళు. వేళ్ళు పట్టుకున్నా కనికరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తూ మానవత్వం మరిచి ఇన్ని సంవత్సరాలు మానసికంగా వేదిస్తూ న్నారని మహమ్మద్ యొద్దీన్ , మహ్మద్ చాంద్ పాషా విచారం వ్యాక్తం చేశారు. ఇదే విషయంలో ఎం ఆర్ వో, ఆర్ డివో అధికారులకు, ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు అనేక మార్లు పిర్యాదు చేసినా సమస్య ను పరిస్కరించకుండా పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అధికాలులపైన ఆరోపణలు గుప్పించారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని తనకు పట్టా, పాసు వుస్తకం అందించాలని డిమాండ్ చేసారు. ఒకవేళ జిల్లా యంత్రాంగం మహమ్మద్ రఫీ యొద్దీన్ కు న్యాయం చేయలేక పొతే మీనారిటీ వర్గాలతో కలిసి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి చెపడ తామని సోషల్ వె ల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మహ్మద్ చాంద్ పాషా హెచ్చరించారు.

## మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం

**వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి పరిరక్షణకు కృషి చేయాలని వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. బావి తరాల భవిష్యత్ కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. వనమహోత్సవం 75 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని రేడియో కాలనీ పార్కులో కాలనీవాసులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సిటీ సెంట్రల్ లైబ్రరీలో సంప్రదాయ పద్ధతిలో ఘనంగా బోనాల వేడుక...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్ సిటీ గ్రంథాలయ సంస్థ యూనిట్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీ ప్రాంగణంలో రేణుకా ఎల్లమ్మ బోనాలను అత్యంత వైభవంగా సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యూనియన్ అధ్యక్షులు శాగంటి అయోధ్య, కార్యదర్శి బొల్లం మహేందర్ నిర్వహించారు. సంస్థకార్యదర్శి పి.పద్మజ, సంస్థ పూర్వ ఛైర్మెన్ కే.ప్రసన్నారామ్మూర్తి, పౌరగ్రంథాలయ సంస్థ సంచాలకులు ఏవీయన్‌రాజు, కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్, టీఆర్ఎస్‌నేత కే.రామ్మూర్తి, దేవేందర్ ,గ్రంథాలయ ఉద్యోగులు సుకేశ్,అవినాశ్ శాస్త్రి, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రతిభారెడ్డి, గ్రేడ్ 1 లైబ్రేరియన్ ఎల్ .చంద్రకళ, ఎం.సుబ్బలక్ష్మి, సీతామహాలక్ష్మి,బుచ్చయ్యశేఖర్ గుప్తలు పాల్గొన్నారు. రేణుకాఎల్లమ్మ పూజారి, లైబ్రరీ ఉద్యోగి యాదమ్మ పాల్గొంది. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డా.రియాజ్, మారం జగదీశ్వర్, డా.ఎస్ఎం ముజీబ్‌లు పాల్గొని గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు శ్రీకాంత్, మహేశ్వరి, ఉమా, కవిత, ఉద్యోగి రేణుక పాల్గొన్నారు.

# ఇండియా కూటమి నేతల గర్జనలతో దద్దరిల్లిన ధర్నా చౌక్

● బూటకపు కేసులు కేజ్రీవాల్ గోటిని కూడా తాకలేవు ● అణచివేతకు ప్రధాన సాధనాలుగా ఈడీ, సిబిఐలు ● నిరాధారమైన ఆరోపణలతో రాజకీయ ప్రత్యర్థుల టార్గెట్ ● ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల లక్ష్యం ప్రతిపక్షం ● మోదీ హానికరమైన పోకడలతో పెను ప్రమాదంలో ప్రజాస్వామ్యం ● అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్ట్ చట్టవిరుద్ధం ● ఆమ్ ఆద్మీ పార్టీ ధర్నాలో 'ఇండియా' కూటమి నేతల మండిపాటు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలోని ప్రతిపక్ష పార్టీలను అణిచివేసేందుకు అధికార బిజెపి చట్టవిరుద్ధంగా కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తుందని, ఈడీ, సిబిఐ లను ప్రధాన సాధనాలుగా వాడుతూ నిరాధారమైన కారణాలతో విపక్ష నేతలను టార్గెట్ చేసి జైళ్లలో బందిస్తుందని 'ఇండియా' కూటమి నేతలు మండిపడ్డారు. బూటకపు కేసులు పెట్టి జైల్లో బంధించిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను తక్షణమే విడుదల చేయాలనీ వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆప్ జాతీయ కమిటీ పిలుపుమేరకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ దేశవ్యాప్త ధర్నాలలో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కమిటీ ఇందిరా పార్క్, ధర్నా చౌక్ లో మంగళవారం భారీ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాకు ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షత వహించగా, 'ఇండియా' కూటమి నేతలు ఎం.ఆర్.జి. వినోద్ రెడ్డి, కాల్వ సుజాత (కాంగ్రెస్), ఎన్. బాలమల్లేష్ (సిపిఐ), డి.జి. నరసింహ రావు (సిపిఎం), జానకి రామ్ (ఆర్.ఎస్.పి), ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డా. సాల్మన్ రాజు, డా. ఎస్.కె. అన్సారీ, ఎం.ఎ. మజీద్ తదితరులు వేదికపై ఆసీనులైయ్యారు. ఈ సందర్భంగా ఎం.ఆర్.జి. వినోద్ రెడ్డి మాట్లాడుతూ... నియంతలు నిర్వహించే ఆపరేషన్ల తరహాలో ఈడీ, సిబిఐ లును అక్రమంగా వినియోగించి ప్రతిపక్ష నేతలను అంతం చేయడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. గత కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడూ ఈడీ, సిబిఐ లును దుర్వినియోగపరచలేదని, ప్రతిపక్ష నేతలను వేదించలేదని, జైళ్లలో బందించలేదని, అవసరమైనప్పుడు వారి సలహాలు, సూచనలు తీసుకునేదని గుర్తు చేసారు. ఏ ఆధారాలు లేని ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులు పెట్టి అరవింద్ కేజ్రీవాల్, ఇతర ఆప్ నేతలను అరెస్ట్ చేయడం చట్టవిరుద్ధం అని, ఆప్ నేతలను వెంటనే విడుదల చేయాలనీ ఎం.ఆర్.జి. వినోద్ రెడ్డి డిమాండ్ చేసారు. కాల్వ సుజాత మాట్లాడుతూ ... మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై కఠోరమైన దాడులు చేస్తూ ప్రతిపక్ష నేతలను ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా అరెస్టులు చేయడం, బంధించడం చేస్తుందని ఆరోపించారు. ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల లక్ష్యం ప్రతిపక్షం అని, అధికార బీజేపీ పార్టీని ముట్టుకునే సాహసం చేయరని ఆమె అన్నారు. ఎన్. బాలమల్లేష్ మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం బీజేపీ కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. 'ఇండియా' కూటమి పార్టీలను అణిచివేసే ప్రయత్నాలు కొనసాగిస్తే దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. డి.జి. నరసింహ రావు మాట్లాడుతూ ... కేంద్ర బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన జరుగుతుందని, ప్రధాని మోదీ పోకడలతో ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడిందని తెలిపారు. జానకి రామ్ మాట్లాడుతూ ... కరడుగట్టిన నియంతలందరూ నిర్వహించే చర్యల్లో భాగంగానే మోదీ ప్రతిపక్ష నేతలను అణిచివేస్తున్నాడని, ఇందుకు ఉదాహరణ అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అని పేర్కొన్నారు. డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ... బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తన అతిపెద్ద రాజకీయ ప్రత్యర్థి 'ఆప్' ను అణిచివేసేందుకు ఈడీ, సిబిఐ లను మరియు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ ని దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. ఈడీ, సిబిఐ, ఐటీ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు గత పదేళ్లలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులపై 230 కేసులు నమోదు చేశాయని, అయితే కోర్టుల్లో ఒక్క కేసును నిరూపించడానికి తగిన సాక్ష్యాలు ప్రవేశపెట్టలేదని అన్నారు. తగిన సాక్ష్యాలు లేనందున అరవింద్ కేజ్రీవాల్ తోసహా అప్ నేతలు నిరపరాధులుగా బయటకు వస్తారని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ ధర్నాలో ఆప్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ ముల్లంగి, నాయకులూ కొడంగల్ శ్రీనివాస్, డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డా. లక్ష్య నాయుడు, దివ్యంగా విభాగం అధ్యక్షులు దర్శనం రమేష్, అధికారప్రతినిది జావీద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి గవర్నర్ రాధాకృష్ణన్‌కు ఘనంగా వీడ్కోలు

● తెలంగాణ సంస్కృతి చాలా గొప్పది : గవర్నర్ రాధాకృష్ణన్ ● పుస్తకాన్ని బహుకరించిన పగుడాకుల బాలస్వామి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గవర్నర్ శ్రీ రాధాకృాఎష్ణన్ ను చివరి రోజు సోమవారం రాత్ర కలిసి వీడ్కోలు పలికినట్లు జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పగుడాకులు బాలస్వామి పేర్కొన్నారు. మాజీ గవర్నర్ సౌందర రాజన్ రాజీనామా చేయడంతో ఇంచార్జి గవర్నర్ గా ఉన్న శ్రీ రాధాకృాఎష్ణన్ దాదావు ఐదు నెలలుగా తెలంగాణ రాష్ట్రానికి అందించిన సేవలను బాలస్వామి గుర్తు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు చాలా మంచివారని, ఇక్కడి సంస్కృాఎతి సంప్రదాయాలు చాలా గొప్పవని కొనియాడారు. ఇక్కడ జరుగుతున్న బోనాల మాదిరిగానే తమ సొంత రాష్ట్రం తమిళనాడులో కూడా ఉత్సవాలు జరుగుతాయని బోనాలను గుర్తు చేశారు. జార్ఖండ్, తెలంగాణ, పాండిచ్చేరి రాష్ట్రాల ఆచార వ్యవహారాలు ఆకట్టుకున్నాయని చెప్పారు. దేశానికే ఆర్థిక రాజధాని అయిన ముంబాయి కేంద్రంగా మహారాష్ట్రకు సేవ చేసే అవకాశం కూడా లభించడం అదృాఎష్టంగా భావిస్తానన్నారు. గతంలో జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నేతలు అందించిన డైరీ ఇంకా తన వద్ద భద్రంగా ఉందని రాధాకృాఎష్ణన్ గారు చెప్పడం గొప్ప అనుభూతిని కలిగించిందని బాలస్వామి అన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కార్యదర్శి బుర్ర వెంకటేశం, ఏడీసీలతో కలిసి గవర్నర్ గారికి చిరు సత్కారం చేసి, పుస్తకం అందజేసినట్లు పేర్కొన్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ మద్ది జన్మదిన వేడుకలు

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను చంపాపేట్ డివిజన్ పరిధి మాధవ నగర్ కాలనీలోనీ ఆయన నివాసంలో బంధువులు, స్నేహితులు, సన్నిహితులు,కార్యకర్తల నడుమ ఘనంగా జరుపుకున్నారు. పలువురు అయినను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారంలో తోడ్పాటు అందిస్తూ సుదీర్ఘ రాజకీయంలో మరిన్ని పదవులు అదిరోయిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్, గారాల శ్రీకాంత్ గౌడ్, హనుమాన్ టెంపుల్ ధర్మకర్త సురేష్ గౌడ్, శివ గౌడ్ ,జగదీష్ గౌడ్, భాష,చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు సరిత, యాదమ్మ ,అనిత , కాంగ్రెస్ మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.



## శివ శంకరికి విశ్వంభర జాతీయ పురస్కారం ప్రదానం

భారతీయ సాహితీ క్షేత్రం లో నాలు గున్నర దశాబ్దాలుగా మహా రచయి త్రి గా కీర్తి పొందారు శివశంకరి.తమిళం లో36నవలలు 48నవలికలు 150 కథలు 15యాత్రా చరిత్రలు 7 వ్యాస సంపుటాలు 4 పరిశోదనా గ్రంధాలు 2 జీవిత చరిత్రలు శివశంకరి రాశారు.సామాజిక ఉద్యమ కారిణిగా కూడా పేరు పొందారు. జులై 29 డాక్టర్.సినారే జయంతి. విశ్వంభర డాక్టర్.సీ.నారాయణ రెడ్డిజాతీయ పురస్కారాన్ని శివశం కరి కి రవీందభ్రారతిలో ప్రధానం చేశారు.5లక్షల రూపాయల నగదు జ్ఞాపిక ప్రశంసా పత్రం అందించారు.

**:ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

## బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని హైదరాబాద్ కలెక్టర్‌కి బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట అనేక హామీలు అమలు చేస్తామని తన మానిఫెస్టోలో ప్రకటించారు. ఎన్నికలు జరిగి బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే కాలయాపన చేయకుండా అమలు చేయాలి. బీసీలకు తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి, బీసీ సబ్ ప్లాన్‌కి తగిన నిధులు మంజూరు చేయాలని, గొల్లకురుమలకి రెండో దశ గొర్రెల పంపిణీ చేయాలి, మత్స్య కారులకి, గంగపుత్ర, మున్నూరుకాపు, గౌడ, ముదిరాజ్, పద్మశాలి, చాకలి, మేదరి, బీసీ కులాలకి కేంద్రం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం తక్షణమే అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్‌కి సహచర బీజేపీ నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

## డిజిటల్ రంగంలో 'విశ్వాస్ పే' యాప్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : విశ్వాస్ వరల్డ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 'విశ్వాస్ పే' యాప్, 'విశ్వాస్ వరల్డ్ మార్ట్' ఈ కామర్స్ అనే రెండు వినూత్న ప్లాట్ఫారమ్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా విశ్వాస్ వరల్డ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వాస్ ఎన్ మాట్లాడుతూ డిజిటల్ రంగంలో విప్లవాత్మక మార్పులే లక్ష్యమన్నారు. అనేక సౌకర్యాలు, తగ్గింపులు అందించడమే ధ్యేయంగా విశ్వాస్ పే యాప్ను అభివృాఎద్ధి చేశామన్నారు. ఆన్లైన్లో విస్తృాఎతంగా ఉత్పత్తులను కనుగొనగలిగే ఈ కామర్స్ వేదిక విశ్వాస్ వరల్డ్ మార్ట్ను కూడా అభివృాఎద్ధి చేసినట్లు తెలిపారు. వినియోగదారుల అవసరాలను తీర్చే వినూత్న పరిష్కారాలతో ఈ రెండూ లాంచ్ చేశామన్నారు. మరింతగా కనెక్ట్ చేయబడిన ప్రపంచం వైపు మా ప్రయాణం ప్రారంభం మాత్రమేనన్నారు. ఈ ఈవెంట్ బెంగుళూరులోని షెరటాన్ గ్రాండ్లో వినయ్ గురూజీ, సినీ నటులు ప్రేమ్, రంజనీ రాఘువన్, కోమల్ కుమార్ సమక్షంలో నిర్వహించామని పేర్కొన్నారు.



సాయి నగర్ వెస్ట్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ ఎర్ర పోచమ్మ అమ్మవారి ఆలయంలో కమిటీ సభ్యుల సమక్షంలో కృాఎష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ రాధికా రెడ్డి వారి బృాఎందంతో కలిసి అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ వెస్ట్ ప్రెసిడెంట్ ప్రభాకర్, పోచారం శివరాజ్ గౌడ్, సుబ్బారావు, బల్గూరి శ్రీధర్ రావు, బిరాదర్ సంతోష్, ఉమాకాంత్, పంతులు శ్రీధర్ స్వామి, డాక్టర్ రాధారెడ్డి కృాఎష్ణవేణి టాలెంట్ స్కూల్ బృాఎందం, ఇతరులు పాల్గొన్నారు

# ఏదైనా విద్యాసంస్థకు సినారె పేరు పెడ్తాం : సీఎం

### సినిమారంగ ప్రతిభావంతులకు గద్దర్ పురస్కారాలను ఇస్తాం

### ఉన్న జీవితాన్ని ప్రయోజనాత్మకం చేయాలి : తమిళ రచయిత్రి శివశంకరి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత పద్మభూషణ్ డా.సి.నారాయణరెడ్డి 93వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వంభర డా.సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కార ప్రదానోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. డా.సి.నా.రె రచించిన సమన్వితం –గ్రంథాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,సినీనటుడు మురళీమోహన్,శాంతా బయోటెక్స్ అధినేత డా.కేఐ వరప్రసాద్‌రెడ్డి ,సినారె కుటుంబసభ్యులు సి.గంగ మేనేజింగ్ ట్రస్టీ, సంస్థ ప్రధానకార్యదర్శి డా.కే.చెన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్పూర వసంతరాయలు నృత్యరూపకాన్ని ప్రముఖ నర్తకి డా.అనుపమా కైలాష్ ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ప్రముఖ తమిళ రచయిత్రి శివశంకరి సరస్వతీ సమ్మాన్ పురస్కార గ్రహీతకు విశ్వంభర పురస్కారాన్ని సీఎం చేతులమీ దుగా ప్రదానం చేసారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... తెలుగుజాతి గర్వించదగ్గ కవి సినారె అని పేర్కొన్నారు. వైస్ ఛాన్స్‌లర్‌గా ,రాజ్యసభ సభ్యుడి గా,ఎన్టీ రావ నారావుతో సన్నిహితసంబంధాలు ఉన్న సినారె మహనీయుడని సీఎం పేర్కొన్నారు. ప్రజాసంబంధాల్లో ప్రజలనుద్దేశించి చేసిన సినారె ప్రసంగాలు చెరగని వ ుద్ర వే సాంయ ున్నార ు. జ్ఞా న పీఠ్ అవార్డు,పద్మభూషణ్ భారతప్రభుత్వం నుండి వచ్చిన అవార్డులు,రివార్డులు ఎన్ని వచ్చినా ప్రజల పట్ల సినారెకు ఉన్న నిబద్ధత గొప్పదన్నారు.సినారె రచనలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయని సినారె అన్నారు. సమాజంలో కళలు, సాహిత్యం కనుమరుగవుతున్న సందర్భంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విశేషమైందని, ఇలాంటి కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందన్నారు.సినారె జ్ఞాపకాలను భావితరాలను అందించేందుకు చేయవల్సిన కార్యక్రమాలను గత ప్రభుత్వం హామీ ఇచ్చి మరిచిపోయినా తమ ప్రభుత్వం సినారెను భవిష్యత్తరాలు గుర్తుండేలా ప్రణాళికాయుతంగా అమలు చేస్తామన్నారు.సినారె ప్రసంగాలను గ్రంథంగా తీసుకువచ్చేందుకు సహకారం అందిస్తామన్నారు. సినారె కాంస్యవిగ్రహంతో పాటు ఏదైనా విద్యాసంస్థకు సినారె పేరును పెడ్తామని సీఎం హామీ ఇచ్చారు.సినీనటుడు మురళీమోహన్ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం డిసెంబర్ 9న గద్దర్ జయంతిని పురస్కరించుకుని నందిఅవార్డుల్లానే గద్దర్ అవార్డులను ఇస్తామని మరోసారి హామీ ఇచ్చారు. సినిమారంగానికి సంబంధించిన ప్రముఖులు తమ ప్రతిపాదన కార్యచరణకు ముందుకురావాలని కోరారు. సినారె జ్ఞాపకంగా శివశంకరి తమిళ రచయిత్రికి విశ్వంభర పురస్కారం ఇవ్వడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేసారు.రచయిత్రి స్పందిస్తూ ఉన్న జీవితాన్ని ప్రయోజనంగా జీవించాలని .సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని అభిలషించారు. తనకు సినారె పురస్కారం రావడం జీవితంలో మరువలైన మధురానుభూతి అన్నారు.

## రహదారులను ఆక్రమించి చేపట్టే నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలి

### జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జాతీయ రహదారితోపాటు అంతర్గత రహదారులపై ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులు అంతర్గత రహదారులపై ఆక్రమించి చేపట్టే నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని స్పష్టం చేశారు..... శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని చందానగర్ ,శేరిలింగంపల్లి సర్కిళ్లలో ..జోనల్ కమిషనర్ మంగళవారం ఉదయం ఆయన పలు విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా చందానగర్ సర్కిల్ పరిధిలో పిజెఆర్ ఎంక్లేవ్, అపర్ణ రోడ్లను పరిశీలించారు. అనంతరం లింగంపల్లి మార్కెట్ పరిసరాలను తనిఖీ చేశారు .అనంతరం బొటానికల్ గార్డెన్ వద్ద పర్యటించి పరిసరాలను పరిశీలించి పారిశుధ్య పనులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలలో అంతర్గత రహదారులను ఆక్రమించి చేపట్టే నిర్మాణాలను.... రహదారుల పైకి వచ్చిన ఫుట్ పాత్ లను తొలగించాలని ఆదేశించారు. రహదారులకు ఇరువైపులా పేరుకుపోతున్న చెత్త ...గ్రీన్ వేస్టేజ్ ని వెంటనే తొలగించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన డివైడర్ల ఏర్పాట్లను పరిశీలించాలని రహదారులపై ఏర్పడ్డ గుంతలను తక్షణమే పూడ్చివేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. రోజువారి పారిశుద్ధ్య పనుల లో మరింత పురోగతి నెలకొనాలని జాతీయ రహదారులపై పారిశుద్ధ్య చర్యలను మరింత పెంచాలని జోనల్ కమిషనర్ సూచించారు. బొటానికల్ గార్డెన్ ఎదురుగా ఉన్న గుడిసెలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికా రులను ఆదేశించారు . నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా ..రహదారులు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. జోనల్ కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి, పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీలు మెహర, గణపతి ,వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ , ఇంజనీరింగ్ డీ ఈ దుర్గాప్రసాద్ ,మహేష్ ,పారిశుధ్య విభాగం ఎస్ఆర్పీలు ఎస్ ఎఫ్ ఎల్ ఉన్నారు.

## ఐఐటి బాసరలో చేరిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి అభినందలు : కోట నీలిమ



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఐఐటీ బాసరలో సీటు పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అభినందించారు. సికింద్రాబాద్లోని బండిమెట్,పాటిగడ్డ,కు చెందిన ఐఐటి బాసరలో సీటు పొందినందుకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సిహెచ్ వినయ్ కుమార్ ను అభినందించారు.ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందిస్తున్నాయనడానికి వినయ్ సాధించిన ఘనత నిదర్శనమని ఈ సందర్భంగా నీలిమ కొనియాడారు. ఈ విజయానికి కారణమైన పాఠశాల అధ్యాపక బృందాన్ని ఆమె ప్రశంసించారు.ఈ సాఫల్యం మన ప్రభుత్వ పాఠశాలల శ్రేష్ఠతను మరియు ఉపాధ్యాయ సిబ్బంది యొక్క అసాధారణ ప్రయత్నాలను హైలైట్ చేస్తుందన్నారు.ఇది ఒక ప్రేరణగా పనిచేస్తుంది మరియు ప్రభుత్వ విద్యలో పెట్టుబడి విలువను బలపరుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఎల్ కృష్ణ, నజీర్ అడ్డు, తస్లీమ్ బేగం, బబ్లు, నవాజ్, మునీర్, సభ, అక్బర్, అల్తామస్, స్వరూప, జగదీష్, సాయిబాబా, అజ్మత్ హైమద్ మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆల్వాల్ దినకర్ నగర్‌లో వైభవంగా మైసమ్మ బోనాలు

### హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి





ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్, వెంకటాపురం డివిజన్ దినకర్ నగర్లో మంగళ వారం వైభవంగా మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్. ఎల్. ఎ., కాంగ్రెస్ నాయకులు మైనం పల్లి హన్మంతా రావు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంస్కృతీ సంప్రదాయలకు ప్రతీక అయిన బోనాల ఉత్సవాలు జంట నగరాల వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆశాడమాసం లో జరుపుకోవడం ఆనావాయితీగా వస్తున్నదని అన్నారు. ఈ ఉత్సవాల్లో అమ్మవారికి అలంకరించిన బోనాలను భక్తి శ్రద్దలతో సమర్పించి పాడి పంటలు, అష్టైశ్వర్యాలను, ఆరోగ్యాలను ప్రసాధించి చల్లగా చూడాలని కోరుకోవడం పరిపాటి గా వస్తుందని అన్నారు. ఈ పండగ సందర్భంగా మల్కాజ్గిరి నియోజక వర్గం, ఆల్వాల్ ప్రజలకు ఆ అమ్మవారి కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆ అమ్మవారిని ప్రార్తిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఈగ లావణ్య దంపతులు, స్థానికులు మైనం పల్లిని షాలువాలతో సత్కరించారు..కార్యక్రమం లో ఆయనతో పాటు స్థానిక మహిళా నాయకురాలు ఈగ లావణ్య కృష్ణ,టీంకు చిట్టీ బాబు, నిర్మలా, రామ, విమల, కిరణ్, సుకన్య,దేవేందర్, సి. ఎల్. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌ను ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతాం

### : మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః రానున్న 6 మాసాల్లో జవహర్‌నగర్‌ను ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామని మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5 లక్షల వ్యయంతో 7వ డివిజన్‌లో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పోరేటర్ మెట్టు ఆశాకుమారి, 23వ డివిజన్ కార్పోరేటర్ ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి వారు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...28 డివిజన్‌లలో సమస్యలు లేకుండా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమని తెలిపారు. జవహర్‌నగర్ సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు తీసకవచ్చి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. తాను కార్పోరేటర్‌గా ఎన్నికన తర్వాతనే 7వ డివిజన్‌లోని అన్ని కాలనీలలో డ్రైనేజీ, విద్యుత్ స్థంబాలు, ఇంటింటికి నల్లా, సీసీ రోడ్లు వేయించానని కార్పోరేటర్ మెట్టు ఆశా కుమారి తెలిపారు. కొన్ని చోట్ల కొన్ని పనులు మిగిలిఉన్నాయని త్వరలో సమస్యలేకుండా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో నాయకులు మెట్టు వెంకన్న, సోమరాజు, పార్థాసారధి, పరుశరాం, ఆంజనేయులు, కృష్ణ, యాదగిరి, యువ నాయకులు మెట్టు ప్రణీత్‌కుమార్, మహిళలు లక్ష్మి, స్రవంతి, రాధిక , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు....

# జింక నాగులుముదిరాజ్, తునికి చంద్రమోహన్‌ల ఆధ్వర్యంలో వైభవంగా ఫలహారపు బండి ఊరేగింపు

## జింక నాగులుముదిరాజ్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః బోనాల జాతరలో భాగంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని చెన్నాపూర్ సాయి గణేష్ కాలనీలో జింక నాగులు ముదిరాజ్, తునికి చంద్రమోహన్‌ల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఫలహారపు బండి ఉరేగింపు ఉత్సహంగా సాగింది. ఈవేడుకల్లో కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుతాడి శ్రీనివాస్, కార్పోరేటర్ ఉతాడి శ్రీకాంత్‌లు పాల్గోని ఫలహారపు బండిని ప్రారంభించి అమ్మవారికి పూజలు చేశారు. సాయి గణేష్‌కాలనీలోని చంద్రమోహన్ ఇంటి నుంచి అమ్మవారిని అందంగా అలంకరించి పోతురాజుల విన్యాసాల నడుమ బ్యాండ్‌మేళాలతో తీసుకవచ్చి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జింక నాగులుముదిరాజ్ కార్యలయం వద్ద ఉన్న అమ్మవారి వాహనంలో అమ్మవారిని ప్రతిష్టించి ఫలహారపు బండి ఉరేగింపును కొనసాగించారు. యుఖ్యఅతిధులకు జింక నాగులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రారంభమైన ఉరేగింపు ఎన్టీఆర్ విగ్రహం చౌరస్తా మీదుగా చెన్నాపూర్ , మున్సిపల్ కార్పోరేషన్ కార్యలయం రోడ్ మీదుగా డప్పు దరువులు... పోతరాజుల విన్యాసాలు, యువకుల నృత్యాల నడుమ గొర్రెపోతుల సాయంతో ఫలహారపు బండి శ్రీమహంకాళి ఆలయం వరకు బయలుదేరింది. అనంతరం అమ్మవారిని వారు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జవహర్‌నగర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పోరేటర్ పల్లపు రవి, మాజీ ఎంపీటిసి రంగుల సతీష్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకలు మహేందర్‌రెడ్డి, కుతాడి కళ్యాణ్, మోహన్, శ్రీనివాస్, రౌతు అశోక్, రాంలక్ష్మన్, కాలనీ వాసులు, యువకులు తదితరులు పాల్గోన్నారు

# ఎస్.సి.ఆర్.పి.సి.సి.ఎం.కె.పద్మజను కలిసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌నుంచి భుజ్‌కు నేరుగా రైలును నడపాలంటూ వినతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌నుంచి గుజరాత్‌లోని భుజ్‌కు నేరుగా రైలును నడిపేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,హిందీ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రేమ్‌చంద్ మునోత్,కార్యదర్శి భరత్ భట్,కచ్చి కడ్వా లేవా పాటిదార్ సమాజ్ అధ్యక్షులు ధన్‌జీ భాయ్ పటేల్‌లు ప్రత్యేకంగా సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె.పద్మజను మర్యాద పూర్వకంగాకల్సి ఆమెకు గోమాత మెమోంటోను అందజేసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా అక్రిడిటేషన్ కల్గిఉన్న జర్నలిస్టులందరికి గతంలో రైల్వే టిక్కెట్లలో 50శాతం రాయితీని పునరుద్దరించాలని భరత్ భట్‌ను ఆమెను కోరారు.



మూసా పేటలోని పంచశీల స్కూల్ లో శనివారం ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకుని వేప కొమ్మలతో బోనాల పండుగ నిర్వహించారు. అనంతరం సాంస్కృఎతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ బోనాల పండుగ ఆషాఢ మాసంలో నిర్వహిస్తారని, బోనాల పండగ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మార్కెట్‌లో బలోపేతం కోసం రుషిల్ డెకర్ లిమిటెడ్ అమెరికా మార్కెట్‌లో అడుగు

RUSHIL
DECOR LIMITED
WE'LL MAKE IT

సోమాజిగూడ /మేజర్ న్యూస్: ఎకో-ఫ్రెండ్లీ ఎం.డి.ఎఫ్, లామినేట్స్, పి.వి.సి మరియు డబ్ల్యు.పి.సి తయారీలో అగ్రగామిగా ఉన్న రుషీల్ డెకర్ లిమిటెడ్ ఉత్తర అమెరికా మార్కెట్లోకి తన ఉనికిని విస్తరిస్తోంది, దాని ప్రపంచ వృఎద్ధి వ్యూహంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. రుషీల్ డెకర్ ఇప్పటికే 50 దేశాలకు చేరుకుందనీ, లామినేట్లు మరియు ఎం.డి.ఎఫ్ కోసం ప్రపంచంలోని అతిపెద్ద మార్కెట్లలో ఒకదానిని పెట్టుబడిగా పెట్టాలని లక్ష్యంగా పెట్టుకుందనీ సంస్థ ఓ ప్రకటన లో పేర్కొంది. 2024 ఆగస్టు 6 నుండి 9 వరకు అట్లాంటాలో జరిగే ఇంటర్నేషనల్ వుడ్ వర్కింగ్ ఫెయిర్ లో కంపెనీ భాగస్వామ్యానికి అనుగుణంగా ఈ వ్యూహాత్మక చర్య జరిగింది. ఐ. ఢబ్లు. ఎఫ్ అట్లాంటా ఉత్తర అమెరికా యొక్క ప్రధాన వాణిజ్య ప్రదర్శన మరియు చెక్క పని సాంకేతికత మరియు డిజైన్ కోసం కాన్ఫరెన్సా ప్రసిద్ధి చెందింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు. రుషిల్ డెకర్ లిమిటెడ్ యొక్క ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రుషిల్ ఠక్కర్, ఆశావాదాన్ని వ్యక్తం చేస్తూ, ఐ. దబ్లు.ఎఫ్ అట్లాంటాలో మా కంపెనీ భాగస్వామ్యం ఉత్తర అమెరికాలో బలమైన ఉనికిని నెలకొల్పడానికి మా నిబద్ధతను నొక్కి చెబుతుంది, స్థిరమైన ఉత్పాదక పద్ధతులు మరియు అధిక-నాణ్యత ఉత్పత్తులను అందించడంలో మా నైపుణ్యాన్ని పెంచుతుంది. మేము బహుళ-బిలియన్-డాలర్ల వుడ్ ప్యానెల్ మార్కెట్ అందించే అవకాశాలను మరియు స్థానిక మరియు గ్లోబల్ కస్టమర్ల డిమాండ్లను తీర్చడానికి అనుకూలీకరించిన స్థిరమైన, ఉన్నతమైన ఉత్పత్తులను అందించడంలో మా అంకితభావాన్ని నొక్కి చెబుతూదన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఆల్వాల్ జిల్లా పరిషద్ బాలుర ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తహ్ కార్యక్రమం

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల లో భాగంగా ఆల్వాల్ బీజేపీ ఆధ్వర్యంలో ' శిక్ష సప్తహ్'కార్యక్రమం 7 రోజులుగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక అంశాల్లో స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి పాఠశాలలోని విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలను నిర్వహించి వారిని చైతన్య పరచటమే లక్ష్యంగా కార్యక్రమం రూపాకల్పనా చేయడం జరిగిందని నాయకులు తెలిపారు. అలాగే బాలురకు పౌష్టికాహారం, తిథి భోజనాలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి రెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, మెహర్ పల్లి, సంగీత, వెంకట్ రాజ్, లక్ష్మణ్,సంగీత, కృఎష్ణ పాల్, మురళి మోహన్, మాధవి, రామ కృఎష్ణ,, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రాజా ఒరేతినిధుకు, సామాజిక కార్యకర్తలు చింతల మాణిక్య రెడ్డి, జె. యే. సి. సురేందర్ రెడ్డి,



టువరాన్ లక్ష్మణ్, ఆంటోని, రవికిరణ్, అజిత్ సాయి, శంకర్, రామ్సింగ్, ఆనంద్, మేజర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించిన నార్త్ జోన్ డి.సి.పి.రాశ్మి పెరుమల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నార్త్ జోన్ పరిధిలోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన 100 మంది ప్రతినిధులతో మంగళవారం నార్త్ జోన్ డి.సి.పి. కార్యాలయంలో డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ అధ్యక్షతన ప్రత్యేకంగా కో-ఆర్డినేషన్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో పలువురు అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేకంగా తమ కాలనీల్లో సి.సి.టి.వి. కెమెరాలు,మైన ర్ల డ్రైవింగ్ రైడింగ్,అక్రమ పార్కింగ్,ర్యాష్ డ్రైవింగ్,వీధి కుక్కల బెడద,చెత్త పదార్థాలు పడవేత,సంఘ వ్యతిరేక కార్యకలపాలు,రోడ్డు ఆక్రమణలు,ఫుట్‌పాత్‌ల ఆక్రమణ తదితర సమస్యలతో తమ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని,ఈ సమస్యపై పోలీసు అధికారులు తగిన చొరవ తీసుకోవాలని వారు విన్నవించారు. అందుకు డి.సి.పి. స్పందించి, సంబంధిత శాఖల అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువచ్చి,తమవంతు పరిష్కరించేందుకు పాటుపడతానని వారికి తగిన హామీ ఇచ్చారు.

# కలెక్టర్ గౌతం పోట్రుకు వినతిపత్రం సమర్పించిన ఓబిసి మోర్చా రూరల్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌యాదవ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీజేపీ ఓబిసి మోర్చా రూరల్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు మహేందర్‌యాదవ్, అర్బన్ జిల్లా అధ్యక్షులు మంగేష్‌లు డిమాండ్ చేశారు. బీసీలను ప్రభుత్వం మోసం చేస్తుందని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తు రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్‌గౌడ్ పిలుపు మేరకు మంగళవారం కలెక్టర్ కార్యలయం వద్ద దర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరకేంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతం పోట్రుకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు మొండిచేయ్యి చూపించారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 6 మాసాలైన బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా మోసం చేస్తుందని వారు కలెక్టర్‌కు తెలిపారు. వెంటనే బీసీలకు ఇచ్చిన హమీలను అమలు చేసేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఓబిసి ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, ఉపాధ్యక్షులు సదానంద్, కార్యదర్శి గుండ్ల ఆంజనేయులు, శోభారెడ్డి, సుజాత,రంగుల శంకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు....

